## వడ్డీ వారి పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు ఫైల్స్ వితరణ

రేపల్లె రాయలసీమ వర్షం న్యూస్ ప్రతినిధి 13 0 2 26 శ్రీమతి సావిత్రి గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,వడ్డివారి పాలెంలో భారత్ రాష్ట్రీయ సేవా ఫోరం, రేపల్లె ఆధ్వర్యంలో పదవ తరగతి బాల బాలికలకు నయాగరా ఫైల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ సిహెచ్ రవికిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యాబోధన జరుగుతుందని,ప్రభుత్వం అన్ని సౌకర్యాలను విద్యార్థులకు అందిస్తుందని, వారికి తగిన ప్రోత్సాహం సమాజం నుంచి అందజేయడం ఒక సామాజిక బాధ్యతగా ఫైళ్లు అందజేయడం జరుగుతుందని అన్నారు. సమావేశానికి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయిని లి జి లక్ష్మిలి అధ్యక్షత వహించారు.విద్యార్థులకు ఫైళ్ళ వితరణ పట్ల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తులం రమణ అభినందించారు.



# పెన్ పవర్

రాయలసీమ

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో 27 కోట్ల రూపాయల్లతో 240 అభివృద్ధి





నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 13.
పనులలో భాగంగా 32వ డివిజన్ ఎన్.సీ.సీ. కాలనీ లో జరుగుతున్న ఖబరస్థాన్ అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ తాళ్ళూరు అవినాష్ మరియు నగర కార్పొరేషన్ అధికారులతో కలిసి పరిశీలించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.ముస్లిం మైనారిటీ సోదరులకు ఎంతో అవసరమైన ఖబరస్థాన్ ను స్థానిక ప్రజలు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారి దృష్టికి తీసుకురాగా, వెంటనే అధికారులతో కలిసి సందర్శించి మొదటి దశలో 40లక్షల రూపాయలు మౌలిక సదుపాయాలు కల్పన కోసం కేటాయించడం జరిగింది.టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గత నెల 24వ తేదీన 27 కోట్లతో 240 అభివృద్ధి పనులకు స్థానిక ప్రజల చేత శంకుస్థాపనలు చేయించాం. ఇచ్చిన మాట ప్రకారం 60 రోజుల్లో అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందిస్తాం. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి 240 అభివృద్ధి పనులలో 121 అభివృద్ధి పనులు కాంక్రీట్ పనులు పూర్తయ్యాయి, క్యూరింగ్ దశలో ఉన్నాయి . టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నెల్లూరు రూరల్ లో కూటమి ప్రభుత్వం జెండా ఒక్కటే కూటమి నాయకులు అభివృద్ధి అజెండాగా ముందుకు సాగుదాం. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు కూటమి ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ జిల్లా మంత్రులు పొంగూరు నారాయ

# పెన్నా పొర్లు కట్టలు పటిష్టం చేయండి

**-గత వరదలకు ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతికారు - ప్రఖ్యాత పల్లిపాడు గాంధీ ఆశ్రమం భూమి 5 ఎకరాలు వరదలకు కొట్టుకుపోయింది**

**-మళ్లీ వరదలు వస్తే ఇందుకూరుపేట మండలమంతా భారీగా నష్టపోయే వీలుంది భవిష్యత్తులో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోండి**

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 13.
అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ పెన్నా పరివాహక ప్రాంతాల్లో పెన్నా నది వెంట పొర్లు కట్టలు పటిష్టం చేసి ఆస్తి, ప్రాణ నష్టాలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం శాసన సభలో పొర్లు కట్టల అంశాన్ని ప్రస్తావించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. 2021 లో వచ్చిన నివర్ తుఫాన్ కారణంగా పెన్నా నదికి వచ్చిన వరదలతో కోవూరు నియోజకవర్గంలోని పెన్నా పొర్లకట్టల ధ్వంసమై కోవూరు, బుచ్చిరెడ్డి పాళెం ఇందుకూరుపేట మండలాలలోని పోతిరెడ్డిపాలెం, సాలుచింతల, దామరమడుగు, ముదివర్తి, పల్లిపాడు, గంగపట్నం, రాజులకాలవ తదితర గ్రామాలలో పెద్ద ఎత్తున ఆస్తి, ప్రాణ నష్టం సంభవించిందన్నారు. దాదాపు 10 రోజులపాటు జన జీవనం స్తంభించిపోయిందని, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టిన విషయాన్ని సభ దృష్టికి తెచ్చారు. అలాగే పెన్నానది పొర్లుకట్టలకు గండి పడి ఇందుకూరుపేట మండలంలోని పల్లిపాడు, ముదువర్తి పాళెం, రాజుల కాలని, రాముడు పాళెం, నిడుముసలి గ్రామాలలో వరద నీరు చుట్టుముట్టడంతో స్థానిక ప్రజలు ప్రాణాలు అర చేతుల్లో పెట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిన పరిస్థితి ఎదురైందన్నారు. పంట పొలాల్లో ఇసుక మేటలు వేసి నేటికి కూడా పనికి రాకుండా పోయాయని, దక్షిణ భారత సబర్మతి ఆశ్రమంగా ప్రఖ్యాతిగాంచిన చారిత్రిక పల్లిపాడు సత్యాగ్రహ ఆశ్రమం వరదల కారణంగా దాదాపు 5 ఎకరాలు పెన్నా నది కోతకు గురయ్యాయని చెప్పారు. 2021లో పెన్నా నదికి వచ్చిన వరదల కారణంగా గంగపట్నం సమీపంలోని పల్లిపాలెం ఉప్పుటేరు వంతెన ధ్వంసమై నేటికి సముద్ర తీర ప్రాంతంలోని చాలా గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయిందన్నారు. భవిష్యత్తులో పల్లిపాడు వద్ద పెన్నా నది వద్ద పొర్లు కట్టకు



గండి పడితే ఇందుకూరుపేట మండలం మొత్తం వరద తాకిడికి గురై భారీ ఎత్తున నష్టం సంభవించే అవకాశం ఉందని, ఈ విపత్తులను దృష్టిలో ఉంచుకొని ఇందుకూరుపేట మండలం పల్లిపాడు వద్ద పెన్నా నదికి ఇరువైపులా ఉన్న పొర్లు కట్టలు, అలాగే కోవూరు నియోజకవర్గంలో 40 కిలోమీటర్ల మేరకు విస్తరించి ఉన్న పెన్నా నది పొర్లు కట్టలు పటిష్ట పరచాలని విజ్ఞప్తి చేశారు.

# నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్

## - కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి ఫిబ్రవరి 13.
ప్రతి రోజు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ప్రజలకు ఉదయం 7గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నాము.టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో నిర్విరామంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ప్రజలు తెలియజేసిన సమస్యలను పరిష్కారం దిశగా చేపట్టవలసిన చర్యలు అధికారులతో కలసి ఎప్పటికపుడు సమన్వయం చేస్తున్నాం, పరిష్కారం అయ్యే ప్రతీ సమస్యను పరిష్కరిస్తాం .టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పై కార్యక్రమంలో 33 వ డివిజన్ కార్పొరేటర్ కరణం మంజుల,17వ డివిజన్ కార్పొరేటర్ పెనాటి సుధాకర్, క్లస్టర్ ఇంచార్జ్ లు కనపర్తి గంగాధర్, 35వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు బెర్నాబాస్, 33వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు కరణం హజరత్ నాయుడు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వడ్లమూడి రమేష్ చౌదరి, టిడిపి నాయకులు పులి హరికృష్ణ యాదవ్, దిలీప్ రెడ్డి, భీమాతాటి సుధాకర్, అజయ్, రియాజ్, ఓబుల్ రాజు, అంకోష్ నాయుడు, రూపక్, సనత్ కుమార్ రెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## సముద్రంలో కలిసే వాగు నీటి ముఖద్వారాల ఆక్రమణలు తొలగించాలి- బిజెపి డిమాండ్.

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 13.
నెల్లూరు జిల్లాలో ఆక్రమణకు గురైన సముద్రముఖ ద్వారాల ను పునరుద్ధరించాలని ఇంజనీరింగ్ చీఫ్ నరసింహమూర్తిని విజయవాడ ఈఎన్సీ కార్యాలయంలో బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ కలిసి విజ్ఞప్తి చేశారు..నెల్లూరు జిల్లాలో చిప్పలేరు వాగు- పైడేరు వాగు- పాతేరు వాగు- వుప్పుటేరు వాగు ల ముఖద్వారాలు పెన్నానది కండలేరు క్రిక్ ముఖ ద్వారాలు ఆక్రమణకు గురై ఉన్నాయి.వాగులు నదుల ముఖద్వారాలు ఆక్రమణలకు గురైనందున సముద్రపు నీరు బకింగ్ హోమ్ కెనాల్ లోనికి ప్రవేశించడం ఆగిపోయింది...వాగులు నదులు ముఖ ద్వారాలు సముద్రపు ముఖ ద్వారం ఆక్రమణకు గురి అయినందున జాతీయ జల రవాణాకు అవరోధం ఏర్పడింది..60 అడుగుల వెడల్పు కలిగిన బకింగ్ హోమ్ కెనాల్ ఆరు అడుగులకు పరిమితమైంది.. ఆక్రమణలు తొలగిస్తే ఎటువంటి భూసేకరణ అవసరం లేకుండా జాతీయ జల రవాణా సాధ్యమవుతుంది.. కేంద్ర ప్రభుత్వ జాతీయ జల రవాణా లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని కెనాల్ లోని ఆక్రమణలు తొలగింపు చర్యలు ప్రారంభించాలని బిజెపి నేతలు ఈఎన్సికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కందికట్ల రాజేశ్వరి. నరాల సుబ్బారెడ్డి. విజయ శ్రీ తదితరులు పాల్గొన్నారు..



# జీవో 77 రద్దు చేయాలి

**- పీజీ విద్యార్థుల తరపున ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) గళం**

శ్రీకాళహస్తి, పెన్ పవర్, ఫిబ్రవరి,13 :
పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్( ఏఐఎస్ ఎఫ్) శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షుడు శివ, కార్యదర్శి అభి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జీవో నెంబర్ 77 అమలుతో పీజీ విద్యార్థులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని, విద్యా ప్రమాణాలు దిగజారే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఇప్పటికే నిధుల కొరత, సిబ్బంది లోటుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు ఈ జీవో మరింత దెబ్బతీసే నిర్ణయమని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న 3,480 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. బోధనా సిబ్బంది లేమి కారణంగా పీజీ విద్యార్థులు నాణ్యమైన విద్య పొందలేకపోతుండగా, పరిశోధన కార్యక్రమాలు కూడా నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రైవేట్ యూనివర్సిటీల్లో జరుగుతున్న అవినీతి, అధిక ఫీజుల వసూళ్లు, అక్రమ ప్రవేశాలను ప్రభుత్వం కఠినంగా అరికట్టాలని కోరారు. విద్యను వ్యాపారంగా మార్చే ధోరణిని నిలువరించకపోతే సామాన్య, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసి, సరిపడ నిధులు కేటాయించి, మౌలిక వసతులను మెరుగుపరచాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డానియల్, సతీష్, జగన్, చరణ్, మహేష్, ముఖేష్, చైతు తదితర విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం శ్రీకాళహస్తిలో జరిగింది.




# నిరాశ్రయుల పట్ల సేవాభావంతో మెలగండి.

## - కమిషనర్ ఎన్. మౌర్య, ఐఏఎస్.



తిరుపతి/ పెన్ పవర్/ ఫిబ్రవరి 13
నిరాశ్రయుల పట్ల సేవాభావంతో వ్యవహరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. గురువారం రాత్రి పట్నూల్ వీధి వద్ద మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాశ్రయుల కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు. అక్కడ వారికి అందుతున్న సౌకార్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాలను రుచి చూసి వడ్డించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిరాశ్రయుల పట్ల సేవాభావంతో వ్యవహారించాలని తెలిపారు. వారికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఆర్. ఓ. వాటర్ ప్లాంట్ కావాలని అడిగారని ఏర్పాటు చేస్తామని అన్నారు. కమిషనర్ వెంట మెప్మా సి.ఎం.ఎం. లు కృష్ణవేణి, సోము, అమ్మ సేవా ట్రస్ట్ నిర్వాహకులు, ఉన్నారు.



# సర్వం దోపిడీలు చేస్తున్నది టీడీపీ నాయకులే..!

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 13,
పలమనేరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో సర్వం దోపిడీ చేస్తున్నది టీడీపీ నాయకులేనని వైసీపీ నాయకులు ఆరోపించారు.శుక్రవారం మాజీ ఎమ్మెల్యే,వైసీపీ పార్టీ కార్యాలయంలో గురువారం టీడీపీ నాయకుల చేసిన వ్యాఖ్యలకు ధీటుగా వైసీపీ నాయకులు సమాధానం ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డిపై ఎటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని అన్నారు.తాము అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ నాయకులను ఎటువంటి ఇబ్బందులు పెట్టలేదని అన్నారు. గంగవరం మండలంలో పలు భూదోపిడీకి తమ పార్టీ కార్యకర్తలు పాల్పడలేదని,టీడీపీ నాయకులే ఇసుక,మట్టి దోపిడీకి పాల్పడి, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రహ్లోద అన్నారు. కొత్తపల్లి సర్పంచ్ గిరిరాజా రెడ్డి మాట్లాడుతూ..తమ పంచాయతీ లోని పలువురి వైసీపీ కార్యకర్తల భూములను బెదిరించి తక్కువ ధరకు తీసుకుని ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు.అలాగే పంచాయతీలో జరగనున్న అభివృద్ధి కార్యక్రమాలు జరగకుండా చూస్తున్నారని అన్నారు.పట్టణ శ్రీతిరుపతి గంగమ్మ దేవస్థానం మాజీ



చైర్మన్ నరేష్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ జనసేన నాయకులను పల్లెత్తు మాట కూడా అనలేదని, కానీ బుధవారం ఆపార్టీ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి మమ్మల్ని విమర్శించడం వింతగా ఉందన్నారు.దీనిని బట్టి చూస్తే టీడీపీ స్క్రిప్ట్ ప్రకారం జనసేన నాయకులు పాటిస్తున్నట్లు ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హేమంత్ కుమార్ రెడ్డి, నాయకులు చెంగారెడ్డి, మండీసుధ, బాలాజీ నాయుడు, మురళీ,రెడ్డి ప్రసాద్, ప్రసాద్ రెడ్డి,బద్రి తదితరులు పాల్గొన్నారు

# తిరుపతి అభివృద్ధికి సహకరించండి.

## -పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే ఆరణి వినతి.

తిరుపతి, పెన్ పవర్, ఫిబ్రవరి 13.
తిరుపతి నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు చేయూత నివ్వాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వినతి పత్రం శుక్రవారం అందించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నగరం విస్తరించిందని కావున మౌళిక సదుపాయాలు జనాభాకు తగ్గట్టు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వివరించారు. మున్సిపల్ కార్పోరేషన్ పరిపాలన భవనం( సిటీ ఆపరేషన్ సెంటర్ భవనం ) పనులు గత ప్రభుత్వ నిర్వాకంతో నిలిచిపోయాయని దీన్ని పూర్తి చేసేందుకు యాభై కోట్ల రూపాయలు మంజూరు చేయించాలని పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యే కోరారు. అలాగే ఆర్టీసి సెంట్రల్ బస్టేషన్ స్థానంలో ఈపిసి విధానంలో ఇంటర్ మోడల్ స్టేషన్ నిర్మాణానికి సహకరించాలని ఆయన పవన్ కళ్యాణ్ ను కోరారు. నగరంలో ముప్పయ్ ఏళ్ళక ముందు నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ నిత్యం లీకేజీలతో మురుగునీరు రోడ్లపై ప్రవహించే పరిస్థితి నెలకొందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. జనభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని అమృత్ 2.0 పథకం కింద నూతన యూజిడి వ్యవస్థ కోసం 284 కేంద్రంతో చర్చించి నిధులు ఇప్పించాలని పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యే కోరారు. తిరుపతి కార్పోరేషన్ లో తాగునీటి సరఫరా నెట్వర్క్, నిల్వ సామర్థ్యాల బలోపేతానికి ఎనభై ఆరు కోట్ల రూపాయలు మంజూరు చేయించాలని పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యే కోరారు. అలాగే కార్పోరేషన్ లో సమగ్ర వర్షపు నీటి డ్రైనేజీ వ్యవస్థ కోసం 101 కోట్లు మంజూరు చేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా తిరుపతి నగరంలో కేవలం టిటిడికి చెందిన జూనియర్, డిగ్రీ కాలేజీలు మాత్రమే ఉన్నాయని పవన్ కళ్యాణ్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్ళారు. కాబట్టి పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉపయోగపడేలా
జూనియర్, డిగ్రీ కాలేజీలు ప్రభుత్వం ఏర్పాటు చేసేలా



చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. తిరుపతి అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు తెలిపారు.

# ఆటో డ్రైవర్ దాడిలో గాయపడ్డ ఉపాధ్యాయురాలు హరితను పరామర్శించిన జిల్లా కలెక్టర్

గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,13:
ఆటో డ్రైవర్ దాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న ఉపాధ్యాయురాలు హరితను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల శుక్రవారం పరామర్శించారు.
బాలాయపల్లి మండలం గొట్టికాడు హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న హరిత, గురువారం గూడూరు నుండి బాలాయపల్లికి టాటా మ్యాజిక్ వాహనంలో వెళ్తున్న సమయంలో డ్రైవర్ ఆమెపై దాడి చేసిన విషయం తెలిసిందే. తీవ్ర కత్తిపోట్లతో గాయపడిన ఆమె ప్రస్తుతం నెల్లూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.
ఆసుపత్రికి చేరుకున్న కలెక్టర్ బాధితురాలిని ఓదార్చి ధైర్యం చెప్పారు. దాడి సమయంలో ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలను ప్రత్యేకంగా అభినందించారు.
వైద్యులతో మాట్లాడి ఆమె ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. గాయాలు తీవ్రంగా ఉన్నప్పటికీ వైద్యులు మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం తరపున బాధితురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆమె చూపిన అసాధారణ ధైర్యాన్ని గుర్తిస్తూ విశిష్ట ధైర్యశాలి అవార్డుకు భారత ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నట్లు వెల్లడించారు. నిందితుడిని ఘటన జరిగిన గంటల వ్యవధిలోనే పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. బాలాజీ రావు, వైద్యులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

# వాకాడులో నిరుపేద దళిత రైతుల ధర్నా అధికారుల నిర్లక్ష్యంపై ఆవేదన

గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,13:
వాకాడు మండలంలోని దుగరాజపట్నం పంచాయతీకి చెందిన దళిత రైతులు శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తమకు ప్రభుత్వం గతంలో సర్వే నంబర్ 613-10లో 2 ఎకరాల చొప్పున భూమి కేటాయించగా, ప్రస్తుతం ఆ భూముల్లో సాగు చేసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు.
పక్కనే ఉన్న సర్వే నంబర్ 613-09లో కొంతమంది ఆక్వా రైతులు అనధికారికంగా ఉప్పునీటిని పైకి తీయడం వల్ల తమ భూములు సారహీనమవుతున్నాయని రైతులు ఆరోపించారు. దీంతో వేరుశనగ పంటకు నష్టం వాటిల్లి జీవనోపాధి కష్టమైందని వెంకయ్య తదితర రైతులు మీడియాకు తెలిపారు.
ఈ విషయాన్ని ఇప్పటికే ఎమ్మార్వో, ఫిషరీస్ శాఖ, వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు వాపోయారు. సమస్యపై తక్షణ చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతూ తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. అవసరమైతే జిల్లా కలెక్టర్‌ను కూడా సంప్రదిస్తామని గ్రామస్తులు తెలిపారు









# నేడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మై టిడిపి యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.





నెల్లూరు పెన్ పవర్ 13.
నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ కూడా కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికి తెలియజేసే విధంగా మై టిడిపి యాప్ ను డౌన్లోడ్ చేసి, ఉపయోగించాలని తెలియజేసిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జు, కో క్లస్టర్ ఇంచార్జు, కార్పొరేటర్ లు, డివిజన్ అధ్యక్షులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలు పటిష్ట బందోబస్తు.

## - ట్రాఫిక్ సమస్య,భద్రతపై పోలీసుల సమీక్ష సమావేశం.

## - తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు.






తిరుపతి, పెన్ పవర్,ఫిబ్రవరి 13.
శ్రీకాళహస్తి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటుకై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు, హైవే పేట్రోలింగ్ వాహనాలు, టోయింగ్ వెహికల్స్ సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. రద్దీ సమయాల్లో అదనపు పోలీసు సిబ్బందిని మోహరించి ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించాలని ఆదేశించారు.ప్రయాణికులు, భక్తులకు ట్రాఫిక్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు.అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని మహాశివరాత్రి వేడుకలను శాంతియుతంగా, సజావుగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది సూచనలను భక్తులు గౌరవించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (లా & ఆర్డర్) శ్రీ రవి మనోహర్ గారు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీ నాగభూషణం గారు, ఈఓ శ్రీ బాపి రెడ్డి గారు, ఆర్డీఓ శ్రీ భాను ప్రకాష్ గారు, డిఎస్పీ శ్రీ మూర్తి గారు మరియు బందోబస్తుకు వచ్చిన ఇతర అధికారులు పాల్గొన్నారు

# పిల్లలకి ట్రాఫిక్ పై అవగాహన

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 13.
పుస్తకాలను చూసి పాటలు చెప్పకుండా విద్యార్థుల చేతనే ప్రాక్టికల్ గా డెమో ద్వారా చేయించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి ఎం దిలీప్ కుమార్ అన్నారు.బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని శ్రీ గోపాలకృష్ణ పాఠశాలలో ట్రాఫిక్ సిగ్నల్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల విద్యాశాఖ అధికారి దిలీప్ కుమార్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుస్తకాల్లో చూసి చదివినా కూడా ప్రాక్టికల్ గా చూస్తేనే విద్యార్థులకు అర్థమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలన్నారు. లైసెన్స్ ఉంటేనే ద్విచక్ర వాహనాన్ని నడపాలన్నారు. పాఠ్యపుస్తకాల్లో ఉండేది ప్రశ్నలకు



జవాబు ఇవ్వడమే కాదు నిజ జీవితంలో వాటిని క్రమం తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేఖ, వీ=ూ మల్లేశ్వర రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

